:: “శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం” ::

: : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన : : **13.08.2022** : :

:: గానం :- శ్రీమతి బి. చిన్నమ్మదేవి, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల ::

**01.** పల్లవి : ఇతనికంటే మరి దైవముఁ కానము యెక్కడ వెదకిన నితఁడే ।
అతిశయమగు మహిమలతో వెలసెను అన్నిటి కాధారము తానె ॥
॥ ఇతనికంటే ॥

**02.** చరణం : మది జలధుల నొక దైవము వెదకిన మత్స్యావతారం బితఁడు ।
అదివో పాతాళమందు వెదకితే ఆదికూర్మ మీ విష్ణుఁడు ।
పొదిగొని యడవుల వెదకి చూచితే భూ వరాహమని కంటిమి ।
చెదఱక కొండల గుహల వెదకితే శ్రీ నరసింహంబున్నాఁడు ॥
॥ ఇతనికంటే ॥

**03.** చరణం : తెలిసి భూనభోంతరమున వెదకిన త్రివిక్రమాకృతి నిలిచినది ।
పలువీరులలో వెదకి చూచితే పరశురాముఁడొకఁడైనాఁడు ।
తలఁపున శివుఁడునుఁ పార్వతి వెదకిన తారకబ్రహ్మము రాఘవుఁడు ।
కెలఁకుల నావులమందల వెదకిన కృష్ణుఁడు రాముఁడు నైనారు ॥
॥ ఇతనికంటే ॥

**04.** చరణం : పొంచి అసురకాంతలలో వెదకిన బుద్ధావతారంబైనాఁడు ।
మించిన కాలము కడపట వెదకిన మీఁదటి కల్క్యావతారము ।
అంచెల జీవుల లోపల వెదకిన అంతర్యామై మెరసెను ।
యెంచుక ఇహమునఁ పరమున వెదకిన ఈతఁడే శ్రీ వేంకట విభుఁడు ॥
॥ ఇతనికంటే ॥